వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 3 సెప్టెంబరు, 2023



## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

అశ్వాపురం, సెప్టెంబర్ 2:(వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో శనివారం జనసేన అధ్యక్షుడు, సినీ హీరో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. తొలిత ఎస్ కే టి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు .


## మధ్య మానేరు జలాశయం చేప పిల్లలు వదలిన శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు

**ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి నియత్తుగా పనిచేస్తాం!**

**ప్రభుత్వ పథకాల అమలులో ముంపు గ్రామాలకి ప్రాధాన్యం!**



రాజన్న సిరిసిల్ల , సెప్టెంబర్ 1 (వాయిస్ టుడే) శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ మధ్య మానేరు జలాశయం లోకి 28.50 లక్షల చేప పిల్లలను ప్రజా ప్రతినిధులు, మత్స్య శాఖా అధికారులతో వదిలారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ రమేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 435 నీటి వనరులలో 1.32 కోట్లు వెచ్చించి 1.37 కోట్ల చేప పిల్లలను పంపిణీ చేసి 6,060 వేల టన్నుల ఉత్పత్తి సాధించామని, 2023-24 సం.లో 440 నీటి వనరులలో 1.39 కోట్ల విలువ గల 1.46 కోట్ల చేప పిల్లల విడుదలతో 7,200 టన్నుల ఉత్పత్తికి ప్రణాళికలు వేయడం జరిగిందన్నారు. ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి నాకు ఒక మంచి అవకాశం లభించిందని అన్నారు. మిగిలి ఉన్న ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి మరో నలభై కోట్లు నిధులు మంజూరు చేయవలసిందిగా మొన్ననే ముఖ్యమంత్రి గారిని కోరడం జరిగిందని తెలియజేశారు,నీటి వనరులను ఎలా ఉపయోగించుకోవాలి, యువతకు ఉద్యోగ అవకాశాలు ఎలా కల్పించాలి అనే విషయాలు కూడా చర్చ జరిగినట్లు తెలియజేశారు. ఉత్పత్తి అయిన చేపలను ప్రాసెసింగ్ ద్వారా రాష్ట్ర, దేశ వ్యాప్తంగా మార్కెట్ చేయడానికి విజయ డైరీ మాదిరిగా విజయ ఫిషరీస్ ఏర్పాటు వుంటే బాగుంటుందన్నారు. గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు, తమ సిడిపి విధుల్లో ముంపు గ్రామాలకి అధిక ప్రాధాన్యత ఇస్తానని తెలియజేశారు. గ్రామాల ప్రజలు ముంపు మిడ్ మానెరు జలాశయాలను ఉపాధి కొరకు ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖా అధికారి శ్రీనివాస్, జెడ్.పీ.టీ.సీ మ్యాకల రవి, ఎం.పీ.పీ బూర వజ్రవ్వ, సెస్ డైరక్టర్ చరణ్ రావు, వైస్. ఎం.పీ.పీ ఆర్.సీ.రావు, సర్పంచ్ వెంకట రమణారావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎం.పీ.టీ.సీ.లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు



### లాఠీ ఛార్జ్ లో గాయపడ్డ రైతులు, బీజేపి నాయకులు కార్యకర్తలతో గవర్నర్ ను ఆశ్రయించిన బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ బ్యూరో (వాయిస్ టుడే) రిపోర్టర్ సతీష్ సెప్టెంబర్ 02 నిర్మల్ మాస్టర్ రద్దుకై బీజేపి నేత మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి 5రోజులు గడిచి, మహేశ్వర్ రెడ్డి ఆరోగ్యం క్షీణించినా ప్రభుత్వం నుండి ఏటువంటి స్పందన లేకపోవడంతో.... రైతులు, బీజేపి నాయకులు, కార్యకర్తలు నిర్మల్ పట్టణం లోని బస్టాండ్ ఎదురుగా రోడ్డుపై బైఠాయించి శాంతి యుతంగా నిరసన కార్యక్రమం చేపట్టే క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి, అధికార పార్టీ కి తొత్తులుగా వ్యవహరిస్తూ, విచక్షణా రహితంగా అక్కడి నాయకులపై కార్యకర్తలపై రైతులపై లాఠీ ఛార్జ్ చేయడం తో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి, పోలీసుల తీరును ఖండిస్తూ లాఠీ ఛార్జ్ లో గాయపడ్డ రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో నేడు బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు గవర్నర్ ను ఆశ్రయించారు. రాజ్ భవన్ లో గవర్నర్ తమిలి సై సౌందరరాజన్ గారికి నిర్మల్ లో అధికార పార్టీ నేతలు అక్రమంగా రూపొందించిన మాస్టర్ ప్లాన్ గురించి, అధికార పార్టీ ఆదేశాలతో పోలీసులు నిర్వహించిన లాఠీ ఛార్జ్ గురించి మహేశ్వర్ రెడ్డి గారు వివరించారు. నిర్మల్ పట్టణ %జ×% తో పాటు పలువురు పోలీసుల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, అధికార పార్టీ కి కార్యకర్తలు గా వ్యవహరిస్తున్న పోలీసులను తక్షణమే సస్పెండ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గవర్నర్ గారిని కోరారు. ఈ మేరకు గౌ. తమిలి సై సౌందరరాజన్ గారు సానుకూలంగా స్పందించి దీనికి బదులుగా తప్పకుండా చర్యలు ఉంటాయని, చట్టం ముందు అందరూ సమానమే అని, దీనికి సంబంధించిన అధికారులందరికి నోటీసులు పంపించడం జరుగుతుందని, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని గవర్నర్ గారు హామీ ఇచ్చారు. ఈ సంధర్భంగా సానుకూలంగా స్పందించిన గవర్నర్ తమిలి సై సౌందరరాజన్ గారికి బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయ్యన్న గారి భూమయ్య, రావుల రాంనాథ్, అంజుకుమార్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, వొడిసెల అర్జున్, సాథం అరవింద్, సామ రాజేశ్వర్ రెడ్డి, మెడిసెమ్మ రాజు, శ్రీ గాదె విలాస్, అల్లం భాస్కర్, హరీష్ రెడ్డి, సరికెల గంగన్న, భూపాల్ రెడ్డి, భూపతిరెడ్డి,మార గంగారెడ్డి, నారాయణరెడ్డి, మరియు గాయాల పాలైన పలువురు నాయకులు కార్యకర్తలు రైతులు ఉన్నారు.

# చలో గజ్వేల్ కార్యక్రమం నిర్వహించి తీరతాం

**అభివృద్ధి చూస్తాం అంటే అరెస్టులు ఎందుకు**

**రాజ్యాంగ హక్కులు కేవలం BRS వారికి మాత్రమేనా**

**దుబ్బాక MLA రఘునందన్ రావు**



కామారెడ్డి పట్టణం, సెప్టెంబర్ 2 (వాయిస్ టుడే) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిన్న కామారెడ్డిలో జరిగిన చలో గజ్వేల్ కార్యక్రమం భగ్నం చేసిన పోలీసుల విధానాల గురించి బీజేపీ దుబ్బాక MLA రఘునందన్ రావు, బీజేపీ జిల్లా ఇంఛార్జి బద్దం మహిపాల్ రెడ్డి, మాజీ ZP చైర్మన్ రమణ రెడ్డి, మరియు కామారెడ్డి నియోజకవర్గ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ భద్రత మాదే బాధ్యత మాదే అని చెప్పే పోలీసులు రమణారెడ్డి ఏం తప్పు చేస్తే అరెస్ట్ చేశారో జిల్లా ఎస్ పి చెప్పాలి అని అన్నారు. తెలంగాణ అభివృద్ధి చూడాలని బస్సులు ఏర్పాటు చేస్తామని మహారాష్ట్రలో చెప్పిన కేసీఆర్ కామారెడ్డి నుంచి గజ్వేల్ అభివృద్ధి చూడటానికి వస్తామంటే ఎందుకు భయపడ్డారో చెప్పాలనీ తెలిపారు. రమణారెడ్డి ఏమైనా తుపాకులు పట్టుకుని వస్తా అన్నాడా మేమేమైనా నక్సలైట్లమా నిషేధిత వ్యక్తులమా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఫామ్ హౌస్ కు వస్తామన్నామా కోటి రూపాయలు ఎలా సంపాదించాలని అడిగామా ఎందుకు అంత అతనికి భయమని అడిగారు. కచ్చితంగా బీజేపీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో చలో గజ్వేల్ కార్యక్రమము నిర్వహించి తీరుతాం అని తెలిపారు. మీడియా ప్రతినిధులు, పోలీసులు, ప్రజలు అందరూ ఇందులో భాగస్వాములు కావాలనీ పిలుపునిచ్చారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు ప్రత్యేక శాసనం రాసుకోండి అని అన్నారు. ఎస్పీ సర్ సిద్ధంగా ఉండండి.. కేసీఆర్ ను కామారెడ్డి ప్రజలు ఓడించి తీరతారు, అప్పుడు మీరు ప్రత్యేక ఎస్కార్ట్ పెట్టి కేసీఆర్ ను ఫార్మ్ హౌస్ లో వదిలిపెట్టండి అని అన్నారు. జరగబోయే కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ ఛైర్మెన్, హుజూరాబాద్ %మీూా% ఈటెల రాజేందర్ ని, బీజేపీ సీనియర్ నాయకులు నల్లు ఇంద్రసేనారెడ్డి ని కలిసిన నియోజకవర్గ రాజకీయాల గురించి మాట్లాడి భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించిన బీజేపీ కామారెడ్డి నియోజక వర్గ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, కామారెడ్డి నియోజకవర్గ బీజేపీ నాయకులతో చర్చించి కార్యాచరణ చేపడతామని తెలిపారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ ముధోల్ నియోజకవర్గం కార్యాలయం ప్రారంభించిన నిర్మల్ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్



నిర్మల్ బ్యూరో (వాయిస్ టుడే) రిపోర్టర్ సతీష్ సెప్టెంబర్ 02 ముధోల్ నియోజకవర్గం పార్టీ ఆఫీస్ భైంసాలో ప్రారంభించిన నిర్మల్ జిల్లా ఇంచార్జి కన్వీనర్ సయ్యద్ హైదర్ మరియు ముధోల్ నియోజకవర్గం ఇంచార్జి కన్వీనర్ సూర్యనారాయణ మరియు బైంసా టౌన్ కన్వీనర్ సయెద్ హుజూర్. కార్యాలయం ప్రారంభించినక వివిధ మండల్ ఇంచార్జి కన్వీనర్, కో కన్వీనర్లో మరియు యూత్ వింగ్ కన్వీనరలో ప్రకటనచిన్న ముధోల్ కన్వీనర్ సూర్యనారాయణ. ఈ సందర్బంగా జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గంలో పార్టీని బాలుపుతం కోసం పార్టీ ఆఫీస్ ప్రారంభించడం జరగింది పార్టీని నాయకులు మరియు కార్యకర్తలకు పాల్గొన్నారు



## కుల వృత్తులకు ప్రాణం పోస్తున్న కేసీఆర్

**-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కార్పోరేటర్ కంసాల శ్రీనివాస్**

కరీంనగర్ సెప్టెంబర్ 02(వాయిస్ టుడే )కుల వృత్తులకు కేసీఆర్ ప్రాణం పోస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కార్పోరేటర్ కంసాల శ్రీనివాస్ అన్నారు. మూడో డివిజన్ కిసాన్ నగర్ కు 6 కుటుంబాలకు వివిధ కులాలకు సంబంధించిన వారికి చెక్కులు రాగా డివిజన్ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మళ్లీ కులవృత్తులు కళకళ లాడాలని గొప్ప సంకల్పంతో వారికి ప్రభుత్వం అండగా ఉండాలని లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం చాలా గొప్ప విషయమని, ఈ ఆర్థిక సహాయం వల్ల కులవృత్తులను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. డివిజన్లో చాకలి, మంగలి, విశ్వ బ్రాహ్మణులకు ఈసారి అవకాశం కల్పించామని తెలిపారు.



## కులవృత్తులకు కేసీఆర్ చేయూత: మేయర్ సునీల్ రావు

కరీంనగర్ సెప్టెంబర్ 02(వాయిస్ టుడే )గత ప్రభుత్వాలు నిర్వీర్యం చేసిన కుల వృత్తులకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేయూతనిస్తున్నారని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. శనివారం కరీంనగర్ లోని 33వ డివిజన్ భగత్ నగర్ క్యాంపు కార్యాలయం వద్ద బీసీ బంధు చెక్కుల పంపిణీ జరగగా, వివిధ కుల వృత్తులు చేసుకునే వారికి లక్ష రూపాయల చెక్కును లబ్ధిదారులకు మేయర్ సునీల్ రావు అందజేశారు. ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా కుల వృత్తులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న వారికి బీసీ బంధు పేరుతో లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నారని అన్నారు. ప్రతి లబ్ధిదారుడు ఇచ్చిన ఆర్థిక సాయంతో తాను చేసే కుల వృత్తిలో ఎదుగుదల సాధించాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఇంత గొప్ప చరిత్ర గల పథకాలతో బడుగు బలహీన వర్గాలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ లకు జిల్లా అన్ని వర్గాల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులకు చేయూతను అందించాలి

**గంభీరావుపేట స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం**

గంభీరావుపేట: కార్పొరేట్ జ్యువెలరీ షాప్ ల మూలంగా ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులకు చేయూతను అందించవలసిందిగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి రాజేష్ గాంధీ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల నయాబ్ తహసిల్దార్ సుధీర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే చేతి వృత్తులకు మంచి రోజులు వస్తాయని భావించి తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించినట్లు విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులకు రాష్ట్ర ఏర్పాటు తర్వాత మంచి జరుగుతుందని భావించామని కానీ అన్యాయం జరుగుతూనే ఉందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత స్వర్ణకారుల మనుగడ దెబ్బతీసే విధంగా కార్పొరేట్ తరహాలో నూతనంగా జువెలరీ షాపులు షోరూములు విరివిగా ఏర్పడుతున్నాయని వారు పేర్కొన్నారు. అనాదిగా వృత్తినే నమ్ముకుని ఆధారపడిన స్వర్ణకార కుటుంబాలు పనులు కరవై రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని బంగారం పనులు తక్కువ అవడం మూలంగా గత ఆరు నెలల కాలంలో సుమారు పది నుంచి పదిహేను కుటుంబాలు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలు చోటు చేసుకున్నాయని ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాబోవు కాలంలో అనేక స్వర్ణకార కుటుంబాలు, బలవన్మరణాలకు పాల్పడే అవకాశం ఉంటుందని కావున చేతివృత్తులను కాపాడుటకు గాను స్వర్ణకారులకు వెసులుబాటు కల్పించవలసిందిగా ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులకు చేయూత ను అందించవలసిందిగా నయాబ్ తహసిల్దార్ సుదీర్ కు ఐదు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఉపాధ్యక్షులు తుమ్మనపల్లి రాజేష్ గాంధీ ఆధ్వర్యంలో కార్యదర్శి రుద్రోజ్ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి అల్లేపల్లి శ్రీనివాస్, తదితరులు నయాబ్ తాహసిల్దార్కు వినతిపత్రం సమర్పించడం జరిగింది.

# అమాయక ప్రజలను మోసం చేస్తున్నా అంతర్ జిల్లా నిందుతుల అరెస్ట్

వేములవాడ, సెప్టెంబర్ 1 (వాయిస్ టుడే) ఉజ్వల త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్. కంపెనీ పేరుతో మోసాలు. 5 బ్రాంచిలలో 1600 మంది దగ్గర సుమారు 3కోట్ల వరకులావాదేవీలు. లావాదేవీల రుపంలో వచ్చిన డబ్బులు తన స్వాలాభం కోసం రియలేస్టేట్, లిక్కర్, చిట్ ఫండ్స్ లలో పెట్టుబడులు. ఇద్దరి నిందుతుల మీద రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల జిల్లాలలో 05 కేసులు నమోదు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. నిందితుల వివరాలు.కర్ణ శ్రీధర్, పోతరాజుల లక్ష్మణ్, స్వాధీన పర్చుకున్న వాటి వివరాలు.

టీఎస్19-7943,టాటా జస్ట్ కార్. సొసైటికి సంబందిచిన కరపత్రలు, పాస్ బుక్స్ అకౌంట్ ఓపెనింగ్, క్లోసింగ్ ఫార్మ్ లావాదేవీలకు సంబందించిన రిజిస్టర్స్, మూడు మొబైల్ ఫోన్స్.మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ. మంచిర్యాల జిల్లా రామ్ నగర్ కి చెందిన కర్ణ శ్రీధర్ అనే వ్యక్తి 2000 సంవత్సరములో మంచిర్యాల జిల్లా నందు ఉజ్జ్వాలా త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్. స్థాపించి 6 నెలల తేడాతో బెల్లంపల్లి , లక్షెట్టిపేట, సిరిసిల్ల,వేములవాడ నందు సొసైటిలు మొదలు పెట్టి సొసైటిలో మొత్తం దాదాపు 1600 మంది వరకు అకౌంట్స్ ఓపెన్ చేయడం జరిగింది. సుమారు వాటి విలవ మూడు కోట్ల వరకు ఉంటుంది. ఈ కంపెనీ యొక్క వ్యాపార లావాదేవీలు చూసుకొనుటకు శ్రీధర్ పూర్వ విద్యార్థి అయిన, పోతరాజుల లక్ష్మణ్ తో కలిసి ప్రజలను మోసం చేయాలనే ఉద్దేశ్యంతో ఇట్టి సొసైటికి శ్రీధర్ చైర్మన్,గా లక్ష్మణ్ సి.ఈ.ఓ.గా సొసైటి లో పనిచేయుటకు గాను కొంత మంధి సిబ్బంధిని కూడా నియమించుకొని ప్రజలను నమ్మించి అమాయక ప్రజల దగ్గర నుండి రీకరింగ్ డిపాసిట్స్ ల ద్వారా డబ్బులు వసూలు చేసి వచ్చిన





డబ్బులని శ్రీధర్, లక్ష్మణ్ వారి స్వాలాభం కోసం మంచిర్యాల, నిజామాబాద్ జిలాల్లో రియలేస్టేట్, లిక్కర్,చిట్ ఫండ్స్ బిజినెస్ లలో పెట్టుబడికి ఉపయోగించారు.అదేవిధంగా ఇద్దరి పెరు మీద జాయింట్ అకౌంట్ లను ఐసిఐసిఐ , బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనివర్సల్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లలో ఖాతాలు తెరిచి వాటి ద్వారా ఈ సొసైటి కి సంబందించిన వ్యాపార లావాదేవీలు నిర్వహింస్తున్నారు. సిరిసిల్లలో 2001,వేములవాడ లో 2022 సంవత్సరం లో ఉజ్వల త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్. ప్రారంబించి ప్రజల దగ్గర నుండి వివిధ స్కీమ్ లలో దాదాపు 150 మందికి పైగా సభ్యత్వం కల్పించి సొసైటిలో అకౌంట్ ఓపెన్ చేయుటకు ఒక్కొక్క ఖాత దారునినుండి 650 రూపాయలు వసూలు చేయడం జరిగింది..డైలీ సేవింగ్స్ స్కీమ్ నందు పొదుపు చేసిన డబ్బులపై 8.50శాతం వడ్డీ , గోల్డ్ సేవింగ్ స్కీమ్ పొదుపు చేసిన డబ్బుల పై 5శాతం వడ్డీ , ఫిక్సెడ్ డిపాసిట్ ల పైన 12శాతం వడ్డీ , మరియు 6శాతం ఫిక్సెడ్ డిపోసిట్ చేసిన డబ్బు రెట్టింపు అవుతుంది. అని కరపత్రలు తయారు చేసి ప్రజలని మోసం చేయగా, 2023 ఆగస్టు 22న వేములవాడ కి చెందిన బుస్స శ్రీనివాస్, బాధితులు ఈ సొసైటీ లో మోసపోయమని గ్రహించి వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా 2023 సెప్టెంబర్ 2 రోజున ఉదయం శ్రీధర్, లక్ష్మణ్ కరీంనగర్ నుండి సిరిసిల్ల వ్యాపార నిమిత్తం వస్తుండగా వేములవాడ టౌన్ పోలీసులు శుక్రవారం సాయంత్రం వేములవాడ నంది కామన్ వద్ద వారి ఇద్దరిని అరెస్ట్ చేసి వారు ఉపయోగించిన కార్ టీఎస్19-7943 టాటా జస్ట్ కార్ డిక్కిలో దాచిపెట్టిన సొసైటి కి సంబందిచిన పాంప్లెట్స్, పాస్ బుక్స్ , ఏక్కౌంట్ ఓపెనింగ్ మరియు క్లోసింగ్ ఫార్మ్ , లావాదేవీలకు సంబందించిన రిజిస్టర్స్,మూడు మొబైల్ ఫోన్స్,సీజ్ చేసి విచారించగా నేరం ఒప్పుకోగా వారిద్దరిని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు. శ్రీధర్, లక్ష్మణ్ ల పైన వేములవాడ టౌన్ పోలీసు స్టేషన్ లో మూడు కేసులు, బెల్లంపల్లి టౌన్ పోలీసు స్టేషన్ ఒక కేసు ,మంచిర్యాల టౌన్ పోలీసు స్టేషన్ లలో మొత్తం 5 కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ సొసైటీ లో మోసపోయిన బాధితులు నిర్భయంగా పిర్యాదు చేయాలని,అనుమతి లేని కోపరేటివ్ సంస్థలకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీస్ వారికి సమాచారం అందించాలని అన్నారు..